నేటి దినపత్రిక
సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 12 డిసెంబర్ 2024 | పేజీలు 8

## నియోజకవర్గ అభివృద్ధిపై సీఎంతో చర్చించిన ఎమ్మెల్యే కాకర్ల



**కలిగిరి, మేజర్‌న్యూస్ :**

ఉదయగిరి నియోజకవర్గంలో పారిశ్రామిక రంగం అభివృద్ధి కోసం, నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మంగళవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలసి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. ఉదయగిరి అభివృద్ధి కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భుజం తట్టి భరోసా కల్పించారు.

### బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు లేకుండా
# పర్యవేక్షించండి



### కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రధాన మార్గాలకు ఇరువైపులా ఉన్న బహిరంగ ప్రదేశాల్లో స్థానికులు వ్యర్థాలు వేయకుండా, ఇప్పటికే ఉన్న వ్యర్థాలను వెంటనే తొలగించేలా పారిశుద్ధ్య విభాగం అధికారులు పర్యవేక్షించాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. స్థానిక 1వ డివిజన్ కోడూరుపాడు ప్రాంతంలో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు అవసరమైన వాహనాలను వెంటనే సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా డివిజన్ వ్యాప్తంగా రోడ్లపై ఉన్న గోతులను మరమ్మతు చేసేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానికంగా నిర్మించి ఉన్న ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్‌ను కమిషనర్ పరిశీలించారు. మెగా ఇంజనీరింగ్ కంపెనీ నిర్మించిన ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకు ఇప్పటి వరకు నగరపాలక సంస్థకు అప్పగించలేదని పబ్లిక్ హెల్త్ విభాగం అధికారుల నుంచి తెలుసుకున్నారు.

-మిగతా 2లో

### కందుకూరులో స్కిల్ డెవెలప్‌మెంట్
# సెంటర్‌ను ఏర్పాటు చేయండి
### కేంద్ర మంత్రికి ఎంపీ వేమిరెడ్డి వినతి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కందుకూరులో సుమారు 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఖాదీ కార్యాలయం శిధిలావస్థకు చేరిందని, దాని స్థానంలో ఖాదీ, గ్రామ పరిశ్రమల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యస్థ పరిశ్రమల శాఖ మంత్రి జితన్ రామ్ మాంఝీని విన్నవించారు. బుధవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ వేమిరెడ్డి.. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించారు. అనంతరం వివిధ అంశాలపై ఆయనతో చర్చించారు. చేనేత కార్మికులకు ఉపాధి

# 'సొమ్ము'రెడ్డీ.. ప్రమాణానికి సిద్ధమా !



### మాజీ మంత్రి కాకాని సవాల్
### ప్రమాణం చేస్తే .. ఇక విమర్శలు చేయను

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

సర్వేపల్లి ఎమ్మెల్యే పేరు సోమిరెడ్డి కాదని, 'సొమ్ము'రెడ్డి అని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. సోమిరెడ్డి అవినీతికి పాల్పడలేదని దమ్ముంటే కాణిపాకంకు వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. బుధవారం నెల్లూరు నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'సొమ్ము'రెడ్డి నియోజకవర్గ కంపెనీలతో పాటు, రాష్ట్రంలోని కంపెనీలపై తన దండక దండయాత్ర మొదలెట్టాడని ఆరోపించారు. సోమిరెడ్డి ఇటీవల తరచూ అరబిందో సంస్థతోపాటు విజయసాయిరెడ్డిపై మాట్లాడుతున్నాడని చెప్పారు. విజయసాయిరెడ్డికి సోమిరెడ్డి లాంటి అవినీతిపరుడు ఇచ్చే సర్టిఫికెట్ అవసరం లేదని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు అరబిందో కంపెనీకి ఫోన్ చేసి 5 కోట్లు ఇవ్వాలని సోమిరెడ్డి అడిగింది వాస్తవమా.. కాదా.. చెప్పాలన్నారు. వాళ్ళు స్పందించకపోవడంతో విజయసాయి రెడ్డికి సోమిరెడ్డి ఫోన్ చేశాడని వివరించారు. గతంలో డబ్బులు ఇచ్చినా.. మళ్ళీ సోమిరెడ్డి ఫోన్ చేస్తుండ డంతో స్పందించలేదని విజయసాయిరెడ్డి కంపెనీ వాళ్ళు సమాధానం ఇచ్చారు. అరబిందో సంస్థను డబ్బులు అడగలేదని సోమిరెడ్డి కాణిపాకంలో ప్రమాణం చేయాలని కోరారు. తాను చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. అవసరమైతే విజయసాయిరెడ్డి కూడా వస్తారని, సోమిరెడ్డిని చూస్తుంటే పాత జానపద సినిమాలు గుర్తుకు వస్తున్నాయని చెప్పారు. కంపెనీలను బెదిరించి అడిగిన మొత్తం ఇవ్వకపోతే దండయాత్ర చేయడం సోమిరెడ్డికి అలవాటైందన్నారు. విజయసాయిరెడ్డి గురించి మాట్లాడే స్థాయి సోమిరెడ్డికి లేదని తెలిపారు. ఇరిగేషన్‌పై విజిలెన్స్ విచారణ వేయించాడని సోమిరెడ్డి ఇంజినీర్ల నుంచి కోటి రూపాయలు డిమాండ్ చేశాడని ఆరోపించారు. రూ.50 లక్షలకు ఒప్పిస్తామని ఆఫీస్ మేనేజర్ ఇంజినీర్లతో ఒప్పందం కుదుర్చుకున్నాడని, సోమిరెడ్డి కోటి రూపాయల కన్న తక్కువ తీసుకోవడానికి ససేమిరా అనడంతో ఇరిగేషన్ ఇంజనీర్లు, మేనేజర్ కొట్టుకోవడం మీడియాలో కూడా రావడం చూస్తేనే, సోమిరెడ్డి అవినీతి అర్థమవుతుందని వివరించారు. సోమిరెడ్డి విజిలెన్స్ అధికారులను ఇంటికి పిలిపించి, బెదిరించి నివేదికలు తయారు చేయిస్తున్నాడని, పొదలకూరు మండలంలో తన బినామీలు అక్రమ లేఅవుట్లు వేశారని సోమిరెడ్డి గతంలో ఆరోపించాడని, లేఔట్లపై విచారణ జరిపిస్తానన్న సోమిరెడ్డి ఇప్పుడు ఎందుకు విచారణ ఆగిపోయిందో

-మిగతా 2లో

# దళితులు భూములపై భూస్వాముల దౌర్జన్యం

### గత కొన్నాళ్లగా అధికారులు చుట్టూ తిరుగుతున్న దళితులు - అసభ్యకర పదజాలాలతో దళితులపై దాడి



**సైదాపురం, మేజర్‌న్యూస్ :**

సైదాపురం మండలంలోని జోగుపల్లి గ్రామంలో దళితులకు ఇచ్చిన భూములను కొంత మంది అగ్ర కులస్తులు మండలంలో తెల్లరాయి గిరాకి ఎక్కువగా ఉండటం వలన పేదల యొక్క భూములపై దౌర్జన్యం చేస్తూ ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని అడ్డు వచ్చిన దళితులను అసభ్యకర పదజాలాలతో దూషిస్తూ పట్టా ఉన్న పొలంలోనే సర్వేలు చేపిస్తూ.. ఈ యొక్క భూమిపై గతంలో పలుమార్లు దళిత సంఘాలు, దళితులు పట్ల నిలబడి ఎన్నో పోరాటాలు చేస్తున్నప్పటికీ అదే గ్రామానికి చెందిన కొంత మంది అగ్ర కులస్తులు వారి వైనం మార్చుకోవట్లేదని గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో దళితులు సాగు చేస్తున్న అసైన్డ్ భూములకు వేసిన కంచెను దౌర్జన్యంగా తగలబెట్టి దళితులపై దౌర్జన్యం చేసిన అగ్రకుల భూస్వామి మేకల కృష్ణమనాయుడుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సైదాపురం మండలం, జోగిపల్లి గ్రామంలోని దళితులు సాగు చేస్తున్న అసైన్డ్ భూములకు వేసిన కంచెను దౌర్జన్యంగా తగలబెట్టి దళితులపై దుర్భాషలాడి దౌర్జన్యం చేసిన అగ్రకుల భూస్వామి మేకల కృష్ణమనాయుడుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, దళితులు

-మిగతా 2లో

# రేపు అన్నదాతకు అండగా.. వైసీపీ ధర్నా

## పోస్టర్ ఆవిష్కరణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అన్నదాతలకు చేస్తున్న అన్యాయాలపై ఈనెల 13న అన్నదాతలకు అండగా నెల్లూరు సిటీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు ఖలీల్ తెలిపారు. బుధవారం రాంజీనగర్‌లోని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అన్నదాతలను నిలువునా ముంచిందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న దగాపై ఈనెల 13న వైసీపీ ఆధ్వర్యంలో అన్నదాత అండగా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు గడిచిన ప్పటికీ రైతులకు ఎలాంటి మేలు చేయలేదన్నారు. రైతులు పెట్టుబడి సాయం లేక ధాన్యానికి మద్దతు ధర అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు పెట్టుబడి సాయం కింద 13,500 రూపాయలు అందించారని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయంపై వైసీపీ నగర నియోజకవర్గం నుంచి ఈనెల 13న అన్నదాతకు అండగా జిల్లా వైఎస్ఆర్సిపి ధర్నా కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించామని తెలిపారు. ఈనెల 13న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అన్నదాతలకు అండగా రైతులతో కలిసి పెద్ద ఎత్తున కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టనుందని తెలిపారు. అనంతరం వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో రాఘవ రావు, కరీముల్లా, జయలక్ష్మి, వైసిపి నాయకులు హంజా హుసేని, పెర్నెటి కోటేశ్వరరెడ్డి, మాబాషా, అలీం, సిద్దిక్, శేషసాయి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 'సొమ్ము'రెడ్డి ప్రమాణానికి సిద్ధమా !

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాలని ప్రశ్నించారు. అక్రమ లేఔట్లు వేసినవారు తన బినామీలన్నావు కదా.. ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. తన బినామీలపై సోమిరెడ్డికి అంత ప్రేమ ఎందుకు అన్నారు. లేఔట్ల యజమానుల నుంచి సోమిరెడ్డి కుమారుడు రూ.2 కోట్ల 50 లక్షలు తీసుకున్నాడని చెప్పారు. అందువల్లే లేఔట్లపై విచారణ జరగకుండా అడ్డుకుంటున్నాడు. ఈ అంశాలన్నింటిపై ప్రమాణం చేయడానికి నేను సిద్ధం, సోమిరెడ్డి పార్టీ కోసం మాట్లాడడు.. కేవలం తన స్వార్థ ప్రయోజనాల కోసమే విమర్శలు చేస్తాడని పేర్కొన్నారు. సోమిరెడ్డికి ధైర్యం ఉంటే, నేను మాట్లాడిన విషయాలపై ప్రమాణానికి రావాలని కోరారు. సోమిరెడ్డి ప్రమాణానికి వచ్చి తన నిజాయితీ నిరూపించుకోగలిగితే, భవిష్యత్తులో ఆయనపై విమర్శలు చేయనన్నారు.

# నెల్లూరు వీధి వ్యాపారం నుండి దరఖాస్తులు ఆహ్వానం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కాలవలో, సత్యనారాయణ పురం నుండి మైపాడు గేట్ కోడలి వరకు గల 200 షాపులు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నందుకు వీధి వ్యాపారుల జీవనోపాధి కొరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆ ప్రదేశంలో వివిధ రకాల వీధి విక్రయదారులు, వ్యాపార స్తులు నుండి ఈనెల 12 నుంచి 18వ తేదీలోపు వ్యాపారం చేసుకునేందుకు ఆసక్తి గల వ్యాపారస్తులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

దరఖాస్తుదారులు 18 సంవత్సరాలు పైబడిన వారు అర్హులని, అదేవిధంగా దరఖాస్తుదారులు కచ్చితంగా వీధి వ్యాపారాలుగా నెల్లూరు నగరపాలక సంస్థలో నమోదు కాబడిన వారు తమ ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్కు, మూడు ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

# దళితులు భూములపై భూస్వాముల దౌర్జన్యం

(మొదటి పేజీ తరువాయి)

సాగు చేస్తున్న అసైన్డ్‌మెంట్ భూములపై అక్రమంగా ఇచ్చిన సెటిల్మెంటు పట్టాలను రద్దు చేయాలని డిమాండు చేస్తూ మంగళవారం సైదాపురం మండల తహశీల్దారు కార్యాలయం వద్ద దళితులతో కలిసి ధర్నా చేసి తహసిల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలయ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, గిరిజనులపై దాడులు కొనసాగుతున్నాయన్నారు. మరోవైపు దళితులు, గిరిజనుల భూములను అధికార పార్టీ అండదండలతో భూస్వాములు ఆక్రమణలు చేస్తున్నారన్నారు. దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ క్రమంలో జోగిపల్లి గ్రామంలో సర్వే నెం.15లో 15.52 ఎకరాల భూమి ఆదూరి రమణయ్య పేరున కలిగి ఉందన్నారు. సదరు భూమిలో ఎస్టేట్ అబాలిష్ యాక్ట్, సీలింగ్ యాక్ట్ ద్వారా 26/10/1976న సర్వే నెంబర్ 15-2లో 8 ఎకరాలు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందన్నారు. సదరు సర్వే నెం.15-1లో 8 ఎకరాలు భూమిని దళితులకు అసైన్డ్‌మెంటు పట్టాలుగా మంజూరు చేశారన్నారు. అధికార పార్టీ అండదండలతో దళితులు సాగు చేస్తున్న అసైన్డ్ భూములకు వేసిన కంచెను దౌర్జన్యంగా తగలబెట్టి దళితులపై దౌర్జన్యం చేసి దుర్భాషలాడిన అగ్రకుల భూస్వామి మేకల కృష్ణమనాయుడుపై అట్రాసిటి కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. అంతేగాకుండా దళితులు సాగుచేస్తున్న అసైన్డ్‌మెంటు భూములపై మేకల కృష్ణమనాయుడు అనుచరులకు ఇచ్చిన అక్రమ సెటిల్మెంటు పట్టాలను రద్దు చేసి, దళితులకు యాజమాన్య హక్కు కల్పించి, దళితులకు రక్షణ కల్పించాలని అయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే జోగిపల్లి గ్రామంలోని భూ రీ సర్వేలో గుర్తించిన ప్రభుత్వ బంజరు, మిగులు, పోరంబోకు భూములను పేదలకు పంపిణీ చేయాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు పందిటి వెంకటయ్య, పందిటి కృష్ణయ్య, పందిటి వేణయ్య, తెగచెర్ల పెంచలయ్య, ప్రగతిశీల మహిళా నాయకులు గడ్డం రమణమ్మ, కురుగొండ శారద పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు లేకుండా పర్యవేక్షించండి



(మొదటి పేజీ తరువాయి)

వీలైనంత త్వరగా స్థానిక ప్రజలం దరికీ మంచినీటి కొళాయి కనెక్షన్లు అందించి వాటర్ ట్యాంకును నగరపాలక సంస్థ ఆధీనంలోకి తీసుకొని నిర్వహించాలని అధికారు లను కమిషనర్ ఆదేశించారు. భారీ స్థాయిలో వ్యర్థాలను తరలించే కాంపాక్ట్ వాహనాలను క్రమం తప్పకుండా పని చేసేలా సిబ్బందిని పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సచివాలయం ఆమెనిటీస్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కందుకూరులో స్కిల్ డెవలప్‌మెంట్
# సెంటర్‌ను ఏర్పాటు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కల్పించడం, పేద చేనేత కార్మికుల స్వావలంబన లక్ష్యంతో సుమారు 50 ఏళ్ల క్రితం నెల్లూరు జిల్లా గ్రామ స్వరాజ్య సంఘం పేరుతో కందుకూరులో ఖాదీ కార్యాలయం ఏర్పాటు అయిందన్నారు. అయితే తదనంతర పరిణామాల వల్ల సదరు భవనం నిర్వీర్యం అయి, నిరుపయోగంగా మారిందన్నారు. ఎలాంటి పునరుద్ధరణకు నోచుకోలేదని కేంద్ర మంత్రికి వివరించారు. రాష్ట్ర ఖాదీ కార్యాలయం.. ఈ సంస్థను మరొక పొరుగు సంస్థకు అప్పగించడానికి ప్రయత్నాలు చేసినా ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని ఎంపీ.. కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో పాత ఖాదీ కార్యాలయం స్థానంలో ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన కింద కందుకూరులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

## ఆహార నాణ్యతా ప్రమాణాలను
# తప్పనిసరిగా పాటించాలి




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని హోటళ్లు, హోట్ ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లలో ఆహార నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆహార నాణ్యతా ప్రమాణాలపై జిల్లా ఫుడ్ సేఫ్టీ విభాగం, నగరపాలక హెల్త్ విభాగం కలిసి నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులకు అవగాహనా సదస్సును కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం కమీషనర్ సూర్యతేజ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. హోటళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా కిచెన్ ప్రాంతంలో అత్యంత పరిశుభ్ర వాతావరణం ఉండేలా ప్రతిరోజూ నిర్వహణ చేపట్టాలని సూచించారు. శాఖాహారం, మాంసాహారం పదార్థాలను విడివిడిగా ఉంచుకోవాలని సూచించారు. హోటల్ ప్రాంగణంలో ఆహార పదార్థాలను కస్టమర్లకు అందజేసే సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కమిషనర్ తెలియజేశారు. ఆహార పదార్థాల తయారీలో నిషేధిత కలర్ల వాడకం, కల్తీ పదార్థాల వాడకం చేయడాన్ని పూర్తిగా నిషేదించారని, హోటళ్లు , రెస్టారెంట్లు, హోట్ ఫుడ్ సెంటర్ల నిర్వహణకు నగరపాలక సంస్థ నుంచి పొందవలసిన అనుమతులు తప్పకుండా పొందాలని సూచించారు.

సమావేశంలో ఫుడ్ సేఫ్టీ అధికారి జి.వెంకటేశ్వర రావు, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, నగరంలోని ప్రముఖ హోటళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో జరిగిన ఉదంతంపై పౌరులు స్పందించాలి

**బీజేపీ అధికార ప్రతినిధి ఆర్‌డి విల్సన్**




**కావలి, మేజర్‌న్యూస్ :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా భారత్ యావత్ సమాజం స్పందించాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్‌డి విల్సన్ తెలిపారు. కావలి జర్నలిస్టు కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అంచపాక కమల బిజెపి కావలి నియోజకవర్గం కన్వీనర్ సివిసి సత్యం, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్ తదితరులు కలిసి మాట్లాడుతూ.. నోబెల్ బహుమతి పొందిన ప్రస్తుత బంగ్లాదేశ్ అధ్యక్షులు బంగ్లాదేశ్ దురాగతాలకు కారణమని ఇప్పటికే అరెస్టు చేసిన బంగ్లాదేశ్ హిందువులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లక్షల బంగ్లాదేశ్ హిందువుల మీద అరాచకాలు జరుగుతుంటే భారత్ లోనే కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలు ఎందుకు పెదవి విప్పడం లేదన్నారు. బంగ్లాదేశ్లో హిందువులు మతం మారాలని తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నారని ఒకవేళ ఇక్కడే ఉండాలంటే పన్నులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అక్కడ హిందువులు ఆస్తులు అమ్ముకొని బయటికి రావాలన్న రాలేని పరిస్థితుల్లో నెట్టివేయబడ్డారని పార్టీ విల్సన్ తెలిపారు. బంగ్లాదేశ్లో సెక్యులర్ రాజ్యాంగంలో ఉన్నప్పటికీ దమనకాండ జరుగుతుందని తెలిపారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి జెసియుద్దీన్ ఇది మా దేశ అంతర్గత విషయం అని అనడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. మానవ హక్కులు అక్కడ ధ్వంసం అవుతుంటే ప్రశ్నించ లేకపోవడం దారుణమని తెలిపారు. బంగ్లా హిందువులకు భారత్ సమాజం అండగా ఉంటుందని తెలిపారు. బంగ్లాలోని హిందువులకు మద్దతుగా మాట్లాడుతున్న ఇస్కాన్ సంస్థ బాధ్యులు చిన్మయిని అరెస్టు చేయడం ఆర్‌డి విల్సన్ తీవ్రంగా ఖండించారు. బంగ్లాదేశ్‌లోని జమైతే ఇస్లామిక్ తీవ్రవాదులు బీఎన్పీ పార్టీ కార్యకర్తలు క్రూరంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు.

# మడపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని మడపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి శశిధర్ ఆధ్వర్యంలో జరిగింది. ఏఓ శశిధర్ మాట్లాడుతూ.. రబీ సీజన్లో వేసిన పంటలకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్‌కార్డు, బ్యాంకు పాసు పుస్తకాలుతో రైతులందరూ గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి పంట నమోదు చేసుకోవాలన్నారు. సాగు చేసిన పంటలను ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం ద్వారా ప్రీమియం చెల్లించి భీమా చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఒక ఎకరానికి వరికి రూ.168, మినుము రూ.38, శనగ 56 ప్రీమియంను సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులు దగ్గర సాగు ధ్రువీకరణ పత్రం తీసుకొని, కామన్ సర్వీస్ సెంటర్, సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ లేదా పోస్ట్‌ఆఫీసు లేదా నేరుగా మొబైల్ ఆప్ ద్వారా నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ ద్వారా కూడా ఆన్ లైన్‌లో దరఖాస్తు నమోదు చేసుకోవాలని చెప్పారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనంతరం మినుము పంట పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయం అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## డీఈఈ కార్యాలయం సందర్శించిన ఎస్ఈ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్‌డబ్ల్యుఎస్ సబ్ డివిజన్ డీఈఈ కార్యాలయాన్ని బుధవారం ఆశాఖ ఎస్ఈ డి.వెంకట రమణ సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఈ రామక్రిష్ణారావు, ఏఈలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సాధారణ తనిఖీల్లో భాగంగా కార్యాలయం సందర్శించడం జరిగిందన్నారు. ఆశాఖ ద్వారా ప్రభుత్వం అమలుచేసే పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఎంబుక్‌ల నిర్వాహణ సక్రమంగా వుండాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణాల ప్రగతిపై వివరాలు తెలుసుకున్నారు. అంతకుముందు ఆయన గండిపాళెం జలాశయ సమీపంలోని సీపీడబ్ల్యుస్ పథకాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు జగన్నాథం, అనిమిస్సి, వరప్రసాద్ పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ సర్వేకు సహకరించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలో గ్రామ సచివాలయాల సిబ్బంది నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈ సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. ఆయన బుధవారం తన కార్యలయంలో విలేకర్లతో మాట్లాడుతూ.. హౌస్ హెూల్డ్ మ్యాపింగు తప్పనిసరిగా చేయించు కోవాలన్నారు. కేటగిరి2 విద్యుత్ కనెక్షన్‌కు ప్ర తి ఒక్కరికి ఎంఎస్ఎంఈ సర్వేనిర్వహిస్తున్నామన్నారు. సర్వే సిబ్బంది సచివాలయ ఉద్యోగా కాదా అని నిర్ధారించుకొన్న తర్వాతే ఓటీపి చెప్పాల్సి వుందన్నారు. సర్వే చేయించుకున్న ప్రతి ఒక్కరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతా యన్నారు. సచివాలయ సిబ్బంది మిస్సింగ్ సిటీజన్ హౌస్ హెూల్డ్ సర్వేచేస్తున్నా రన్నారు. మ్యాపింగ్ కాకపోతే ప్రభుత్వ పథకాలు వర్తించవన్నారు.

## వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే

**కావలి, మేజర్‌న్యూస్ :** కో ఆప్షన్ సభ్యులు షేక్ చెన్నయ్య కుమారుడు పార్థు వివాహ కార్యక్రమానికి కావలి మాజీ ఎమ్మెల్యే రామ్‌రెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గం వైఎస్‌ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జి.చెరువుపల్లిలో పొలం పిలుస్తుంది



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలోని జీ.చెరువుపల్లి, బండగానిపల్లి నందు గల రైతు సేవా కేంద్రాలను ఉదయగిరి మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ బుధవారం సందర్శించి రైతు సేవాకేంద్ర అధికారులతో మాట్లాడి రబి 2024-25 నందు ఈ క్రాప్ నమోదు చేయాలని తెలియజేశారు. అంతేకాకుండా వరి, మినుము, పెసర, వేరుశనగ, బుడ్డ శనగలు వంటి పంటలకు త్వరగా ఇన్సూరెన్స్‌ను రైతులు ద్వారా కట్టించాలన్నారు. ఇన్సూరెన్స్ ద్వారా పంట నష్టం జరిగినప్పుడు రైతు వారి ఖాతాల నందు డబ్బులు జమ కావడం జరుగుతుందని రైతు సేవా సిబ్బందికి తెలియజేశారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి గ్రామస్థాయి రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారానికె రెవెన్యూ సదస్సులు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** రైతుల సమస్యల పరిష్కారానికి గ్రామసభలో నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ప్రమీల తెలిపారు. బుధవారం జలదంకి మండలంలోని చామదుల సచివాలయంలో రెవెన్యూ గ్రామసభను అధికారులు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రమీల మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రీ సర్వే ద్వారా కొంతమంది రైతుల భూముల విస్తీర్ణంలో తేడాలున్నట్లు గురించి దీని వల్ల రైతులకు సమస్య ఏర్పడుతున్నాయని ప్రభుత్వానికి పలువురు నీవే దిందారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి ప్రతి మండలంలో గ్రామసభలు ద్వారా రైతులకు రీ సర్వే వల్ల జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి ఆదేశాలు ఇచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ యువ నేత మునగాల తిరుమలరెడ్డి, ఆర్ఐ శ్రీజ, వీఆర్వో మణికంఠ, పంచాయతీ సర్పంచ్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఘన నివాళులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాలలో బుధవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 142వ జయంతి సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తమిళ రచయిత, కవి, పత్రికా సంపాదకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. ఆధునిక తమిళ కవిత్వానికి మార్గదర్శిగానూ, 'మహాకవి భారతి' గానూ సుప్రసిద్ధుడు, తమిళ సాహిత్య ప్రముఖుల్లో అత్యున్నత వ్యక్తిగా పేరొందారు. అతను అసంఖ్యాక రచనలు భారత స్వాతంత్ర ఉద్యమ కాలంలో దేశభక్తి, జాతీయత వంటి భావాలను వెలుగొందేలా చేశాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపికృష్ణ డాక్టర్ రఘునాథ రెడ్డి డాక్టర్ సునీత డాక్టర్ దుర్గాప్రసాద్ డాక్టర్ రమేష్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కమల ప్రియ బోధ నేతర సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్లపై కనిపించే అన్ని పశువులను గోశాలకు తరలిస్తాం




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, రోడ్లపై సంచరించే అన్ని పశువులను తప్పనిసరిగా గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్య అధికారి డాక్టర్ మదన్ మోహన్ హెచ్చరించారు. పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ట్రంక్ రోడ్డు ప్రాంతంలో పశువుల యజమానులతో డాక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. వాహన ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, పురపాలక పట్టణ శాఖ మాత్యులు డాక్టర్ పి.నారాయణ, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజల ఆదేశాల మేరకు నగరంలోని అన్ని ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌లను నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగ అర్ధరాత్రి పూట కూడా స్పెషల్ డ్రైవ్‌లను నిర్వహించి పశువుల సంచారంపై నిఘా ఉంచుతామని తెలిపారు. పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని, పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, రోడ్లపై వదిలితే తప్పనిసరిగా గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు.

# నిరంతరం ప్రజల కోసం పనిచేసే వ్యక్తి చంద్రబాబు

- ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం ధ్యేయం
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి




**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. ప్రజల కోసం నిరంతరం పరితపించే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన సహకారంతో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్రం ముందుకు సాగుతుందని తెలిపారు. గత ఆరు నెలలుగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం సాగిపోతున్నాయని తెలిపారు. ప్రైవేటు వ్యక్తుల ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి ప్రజల ఆస్తులను కాల్ చేయాలని రీ సర్వే పేరుతో ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేశారని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులే ప్రజల ముందుకు వచ్చేలా డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని గ్రామస్తులు తమ సమస్యలను అర్జీ రూపంలో అధికారులకు అందించినట్లయితే 45 రోజులలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సమస్యలు ముంగిటే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. బీద మస్తాన్రావు టిడిపిలో చేరడం రాజ్యసభ ఎంపీగా నామినేషన్ వేయడం జరిగిందని ఆయన రాకలను స్వాగతిస్తున్నామని, మంచి వ్యక్తి సేవ చేయడానికి వస్తున్నందుకు అభినందిస్తున్నామని తెలిపారు. రైతుల ఇబ్బందులలో తొలగాలన్న సాగునీటి కష్టాలు తీరాలన్న ఈనెల 14వ తేదీ జరగబోయే సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం వాటర్ మేనేజ్మెంట్ పై సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సమృద్ధిగా నీరు ఉందని రెండు పంటలు కూడా పండించేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. కావలి నియోజకవర్గంలో ప్రతి ఒక్క ఎకరాకు నీరు అందించడమే పనిచేస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చేపడుతున్న సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సభ్యత్వం తీసుకొని ఎలా చూడాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డు పార్టీ శ్రేణులకు ఒక వరం లాంటిదని అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని పేదలు వైద్యం చేయించుకున్న తరువాత వారికి సహాయం చేయాలని తలంపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు పలువురు అనారోగ్య బాధితులకు సహాయం చేస్తున్నారని తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కావలిని కనకపట్నం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబురావు బీద గిరిధర్, ఉప్పాల వెంకటరావు, చిలకపాటి శ్రీనివాసులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ది సోలార్ సిస్టం ఇంటిగ్రేటర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్

# రాష్ట్ర అధ్యక్షునిగా శ్రీకాంత్ యాదవ్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ది సోలార్ సిస్టం ఇంటిగ్రేటర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా పవర్ ఆస్ట్రా టెక్నాలజీస్ ఫౌండర్ పిన్నిబోయిన శ్రీకాంత్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారతదేశ వ్యాప్తంగా సోలార్ విద్యుత్‌పై అవగాహన పెరుగుతుంది. సోలార్ విద్యుత్ వినియోగంపై వినియోగదారులు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. ది సోలార్ సిస్టం ఇంటిగ్రేటర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ నూతన కార్యవర్గం జాతీయ అధ్యక్షుడు పి.వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. నెల్లూరుకు చెందిన శ్రీకాంత్ యాదవ్‌ను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. సహజ వనరును వినియోగించుకుని అత్యంత తక్కువ ఖర్చులు విద్యుత్ అవసరాలను తీర్చే సోలార్ సిస్టమ్స్ అభివృద్ధికి రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేస్తానన్నారు. సోలార్ వినియోగదారులు, వ్యాపారస్తుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పోత్సాహకాలను వినియోగదారులకు వివరించి సోలార్ వినియోగం పెరిగేలా చూస్తామన్నారు.

# పోలీసుల పనితీరుపై డీఎస్పీ సంతృప్తి




**జలదంకి, మేజర్‌న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణలో జలదంకి పోలీసుల పనుతీరు పై కావాలి డీఎస్పీ శ్రీధర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. బుధవారం జలదంకి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కేసుల నమోదు వివరాలు, స్టేషన్ పరిశుభ్రత, సిబ్బంది యూనిఫాం తదితర అంశాలపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. సిఐ వెంకటనారాయణ, ఎస్ఐ హరిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

# సాగునీటి ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఇరిగేషన్ కార్యాలయ సబ్ డివిజన్ పరిధిలోని సాగునీటి చెరువులు, జలాశయాలు, డిస్ట్రిబ్యూటరీలకు ఈనెల 14న జరిగే సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి బుధవారం స్థానిక జలవనరుల శాఖ కార్యాలయంలో ఎన్నికల నోడల్ అధికారి కె.చంద్రమౌళి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయగిరి జలవనరుల కార్యాలయ పరిధిలో 34 సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఎన్నికలకు అవసరమైన పోలింగ్ కేంద్రాలు, సిబ్బందిని యామకం తదితర ఏర్పాట్లు చేశామన్నారు. పోటీ చేసే అభ్యర్థి వారికి ఓటుహక్కు వున్న టీసీలోనే పోటి చేయాలన్నారు. ప్రశాంత ఎన్నికలకుప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి : హుస్సేనమ్మ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారిని హెచ్ హుస్సేనమ్మ తెలిపారు. బుధవారం ఏఎస్ పేట మండలంలోని చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్సీలోని ల్యాబ్‌ను పరిశీలించారు. రోగులకు చేసే పరీక్షలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హసనాపురం గ్రామంలో హౌస్ టూ హౌస్ లార్వా, ఫీవర్ సర్వేను పరిశీలించారు అలాగే ఇళ్లలో ఉన్న మురికినీటి గుంటలను పరిశీలించి పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిరమణ పిహెచ్‌సి వైద్యాధికారిని డాక్టర్ బి.జ్యోతి రాణి, ఎస్‌యుఓ షేక్ ఖాదర్ బాషా, ఎంపిహెచ్‌పిఓ షేక్. షఫీ, ఏఎన్‌ఎం ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికులను దృష్టిలో వుంచుకుని మరిన్ని మెరుగైన సేవలందించేందుకు గురువారం ఉదయం 10నుండి 11గంటలవరకు డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమం జరుగుతుందని డీఎం ఎం.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలో తిరుగుతున్న బస్సు సౌకర్యాలు, లాజిస్టిక్ సేవలు, ప్రస్తుతం అందిస్తున్న సేవల్లో ఏవైనా ఇబ్బందులున్నా, సౌకర్యాలు మెరుగుపర్చాలన్నా తగుసూచనలు, సలహాలను సెల్నెంబర్ 9959225095కు ఫోన్చేసి తెలుపవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అర్హులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి ప్రధాత చంద్రబాబు సహకారంతో అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పాలన అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే 86,లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు అర్హులకు అందజేశారని, నేడు 12 మంది లబ్ధిదారులకు 10,77,188/- సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. నమోదు చేసుకున్న నెల రోజుల్లోనే సీఎం సహాయనిధి అర్హులకు అందిస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదని ఆయన అన్నారు. ఆరోగ్యశ్రీ కింద అందుబాటులోకి రాని వైద్య ఖర్చులు సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. బీద మస్తాన్ రావు టిడిపి పార్టీలోకి రావడం శుభ పరిణామం అని అన్నారు. సీఎం చంద్రబాబు సహకారంతో ఎమ్మెల్యేగా నేను రాజ్యసభ సభ్యుడుగా బీదా మస్తాన్ రావు కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తామని అన్నారు. బోగోలు మండలం మేజర్ పంచాయతీలోని చెంచులక్ష్మీపురం గ్రామానికి చెందిన మస్తాన్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో బోగోలు మాజీ ఎంపీటీసీ చిలకపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.

# జువ్వలదిన్నె సచివాలయంలో రెవిన్యూ సదస్సు




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీ సచివాలయంలో బుధ వారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో బోగోలు తాసిల్దార్ సురేష్ బాబుతో కలసి జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెవిన్యూ సదస్సులో వస్తున్న అర్జీలు వాటి పరిష్కారానికి సంబం ధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సదస్సులో ఉన్న వీఆర్వోలతో అర్జి ఇచ్చిన వారికి అందిస్తున్న రసీదు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ.. 'రెవిన్యూ సదస్సు' ఈ నెల డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ అధికారులు నిర్వహి స్తున్న కార్యక్రమంలో కావలి నియోజకవర్గ ప్రజలు మీ భూమి మీ హక్కు లను ఎటువంటి రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించకుండా ఉమ్మడి టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవిన్యూ మంత్రి కలసి కల్పించిన ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను 15రోజులలో పరిశీలించిన పరిష్కారం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల తాసిల్దార్ సురేష్ బాబు, రెవెన్యూ అధికారులు, స్థానిక జనసేన టీడిపి బీజేపీ నాయకులు తిరుమలశెట్టి వెంకటేష్, సుధీర్, బాలు, మంగళగిరి శ్రీను, వినయ్, వేణుగోపాల్, కొడియంగారి శ్రీను, శివ, ప్రకాష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొట్టెంపాడు, మల్లూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొట్టెంపాడు, మల్లూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి తోపాటు రైతులు హాజరయ్యారు. గ్రామంలో పంట పొలంలో జరుగుతున్న వరి నాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు, సలహాలు అందించారు. వేరుశనగ, వరి పంటలు దెబ్బ తిన్నప్పుడు ప్రభుత్వ సాయం పొందే విధంగా రైతులు బీమా చెల్లించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు దెబ్బతినే వరి వేరుశనగ, వరి పంటలకు ప్రభుత్వం సాయం చేయాలంటే బీమా ప్రీమియం వరి పంటకు ఎకరాకు 168 రూపాయలు, వేరుశనగకు ఎకరాకు 60 రూపాయల వంతున చెల్లించాలని ఏవో తెలియజేశారు. వరి పంటకు ఎకరాకు 42వేల రూపాయలు, వేరుశనగకు 30వేల రూపాయలు నష్టపరిహారాన్ని రైతులు తీసుకుంటారని అన్నారు. వేరుశనగ వంటకు బీమా చెల్లించేందుకు ఈనెల 15 వరకు గడువు ఉందన్నారు. వరి పంటకు నెలఆఖరి వరకు చెల్లించే సదుపాయం ఉందని రైతులకు ఆమె తెలిపారు.



బీమా చెల్లింపులు కొరకు నిబంధన ప్రకారం రైతులు పొలం పాస్ పుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతా జిరాక్స్‌లతో పాటు సంబంధిత వీఏఏ ధ్రువీకరణ పత్రం తీసుకొని మీ సేవ కేంద్రాల్లో భీమా నమోదు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అయ్యప్ప గుడిలో మండల పూజలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** వేదాయపాలెంలో వేంచేసియున్న వేద శాస్త్ర స్వామిఅయ్యప్ప స్వామి దేవస్థానంలో వారికి కేరళ సాంప్రదాయ కార్తీక మాస మండల పూజలు బుధవారం ఘనంగా జరిగింది. ఉదయం పాలాభిషేకం, మహాగణపతి హెూమం, ఉష పూజ, నవకాభిషేకం, ఉచ్చపూజ, శ్రీ వేలి ఉత్సవం, సాయంత్రం మహాదీపారాధన, భగవతి సేవా, అత్తాళ్ళ పూజ, శ్రీ వేలీ ఉత్సవం, పడి కర్పూరం, హరివరాసనం, కార్యక్రమాలు కేరళ తంత్రులచే ఘనంగా జరిగాయి. బుధవారం మండల పూజలు, మధ్యాహ్నం అన్నదానం, రాత్రి అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం ఉభయ కర్తలుగా బట్టేపాటి శ్రీనివాసులు రెడ్డి స్నేహలతమ్మ దంపతులు, బట్టేపాటి రంగారెడ్డి అషితమ్మ దంపతులు వెంకటేశ్, సందీప్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కత్తి మోహన్ రావు, గడ్డం విజయ కుమార్, పావలా ప్రసాదు, అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

### శివాలయంకు వెళ్లే ప్రాంతంలో..

# అభివృద్ధి పనులు ప్రారంభం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవం గ్రామపంచాయతీలో బుధవారం అధికార పార్టీ నాయకులు అభివృద్ధి పనులు చేశారు. శివాలయంకు వెళ్లే ప్రాంతంలో అవసరమైన రోడ్డు నిర్మాణం చేపట్టడం, అదే విధంగా డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేసే విధంగా పనులు చేసే అంశంపై నాయకులు దృష్టి పెట్టారు. స్థానిక అధికార పార్టీ నాయకులు, తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో జంగిల్ క్లియరెన్స్ పనులు జరిగినాయి. జెసిబితో అక్కడున్న ముళ్ళచెట్లు తొలగించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి సహకారంతో పనులు చేస్తున్నామని ఆయన **మేజర్‌న్యూస్**కు తెలియజేశారు. త్వరలోనే నిర్మాణ పనులు చేస్తామని పేర్కొన్నారు.

## యశోదమ్మకు నివాళులర్పించిన ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆనం విజయ కుమార్ రెడ్డి, నెల్లూరు రూరల్ మండలం జెసిఎస్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి నెల్లూరు రూరల్ నియోజకవర్గం 31వ డివిజన్ ఓగూరుపాడు గ్రామానికి చెందిన వై.యస్.ఆర్ నాయకులు చెవిరెడ్డి సునీల్ రెడ్డి నానమ్మ యశోదమ్మ ఇటీవల కాలం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఓగూరుపాడు గ్రామంలో జరిగిన చెవిరెడ్డి యశోదమ్మ ఉత్తరక్రియలో చెవిరెడ్డి యశోదమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం యశోదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రామ్ మనోహర్ సెంటర్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై చిన్నారులకు అవగాహన



**కావలి, మేజర్‌న్యూస్ :** డాక్టర్ రామ్ సెంటర్ విశ్వదయ ఆధ్వర్యంలో కావలి జొన్నాయి గుంటలోని మూడు అంగన్వాడి కేంద్రాలు గాయత్రీ నగర్, జొన్నయిగుంట, ఇస్లాంపేట, కేంద్రంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ మాట్లాడుతూ.. గర్భవతులు పౌష్టిక ఆహారం తీసుకుంటూ రక్తహీనతను అధిగమించాలని ఆరోగ్యం వంతమైన బిడ్డకు జన్మనివ్వాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. డైరెక్టర్ తాతిరెడ్డి మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులైన విష జ్వరాలు చికెన్ గున్యా, స్వైన్ ఫ్లూ, డెంగ్యూ తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. సామాజిక కార్యకర్త మాలకొండ రెడ్డి మాట్లాడుతూ.. మూఢనమ్మకాలు లింగ వివక్షత బాల్య వివాహాల వలన నష్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు పలకలు గర్భవతులకు బాలింతలకు ఐరన్ సిరపులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడు అంగన్వాడి కేంద్రాల టీచర్లు ఎస్.శ్యామల జే.మంజుల, కే.అరుణ గర్భవతులు, బాలింతలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలను సందర్శించిన ఎంపీడీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని బట్టేపాడు, అప్పారావుపాలెం సచివాలయాలను బుధవారం స్థానిక ఎంపీడీఓ పి.ఐజాక్ ప్రవీణ్ సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది బయోమెట్రిక్ హాజరు పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయాలలో నిర్వహిస్తున్న సర్వేలను క్రమ పద్ధతిలో త్వరితగతిన పూర్తి చేయవలెనని కోరారు. స్వర్ణ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా ఇంటి పన్ను వసూలుకు సంబంధించి ఆన్‌లైన్ ప్రక్రియను మండలంలో నూరు శాతం పూర్తి చేశారని, ఇంకనూ చేయవలసిన సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు మరియు షాపుల నిర్వహణకు సంబంధించిన ఎంఎస్ఎంఈ సర్వేను త్వరగా పూర్తి చేయవలెనని కోరారు. షాపులు నిర్వహించేవారు కానీ, సూక్ష్మ,చిన్న తరహా కుటీర పరిశ్రమలు నిర్వహించేవారు కానీ ఈ సర్వేలో నమోదు చేయించు కోవడం వలన, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వలన భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల ద్వారా తాము నిర్వహించే సంస్థలను అభివృద్ధి చేసుకొనుటకు ఉపయోగపడుతుంది. కావున ఎంఎస్ఎంఈ సర్వేలో నమోదు చేయించుకొవలసిందిగా సూక్ష్మ, చిన్న తరహా కుటీర పరిశ్రమలు నిర్వహించే వారికి, వివిధ షాపులు నిర్వహించే వారికి ఈ సందర్భంగా ఎంపీడీఓ తెలియజేశారు. అదేవిధంగా అర్హులైన వారు ఎవరైనా హౌస్ హెూల్డ్ మ్యాపింగ్‌లో నమోదు కానట్లయితే వారిని గుర్తించి మ్యాపింగ్ చేయవలసిందిగా సచివాలయ సిబ్బందిని కోరారు. అదేవిధంగా బట్టేపాడు సచివాలయంలో జరుగుతున్న ఆధార్ క్యాంప్ ను పరిశీలించారు. ఎంపీడీవో వెంట ఇఓ (పీఆర్ అండ్ ఆర్డి), పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయాన్ని కూల్చివేయడానికి ఖండించిన మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పొదలకూరు రోడ్డు వై కార్స్ రోడ్ సెంటర్లో నాగమ్మ ఆలయాన్ని కూల్చి వేయడాన్ని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతలు రమేష్ కండించారు. 40 సంవత్సరాలుగా పూజలందు కుంటున్న నాగమ్మ పుట్ట ఆలయం కూల్చడం తోబాటు మహాలక్ష్మి అమ్మవారి విగ్రహాన్ని కూల్చి పక్కన పెట్టారు. వినాయక విగ్రహాన్ని కుడి చేతిని విరగ్గొట్టారు. నిబంధనలకు విరుద్ధంగా వర్కర్ తీసుకోకుండా అధికారులు కాంట్రాక్టర్లు అత్యుత్సాహంతో హిందూ ఆలయాలను క్షూల కొట్టడం క్షమించరాన్ని తప్పని రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వానికి రహదారి విస్తరణకు అవసరమైతే నోటీస్ గాని కనీసం మౌఖిక సందేశం గానీ ఇవ్వకుండా హిందూ ఆలయాలను కూల్చివేయడం హిందూ ధర్మం మీద దాడి చేయడమైనది అధికారుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని రమేష్ నిరసన తెలిపారు. స్థానిక నాయకులు కరణం వెంకట్రావు, అగ్గిపోతు మణి, పెద్ద పాలపు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య శ్రీకాంత్ దంపతుల కుమారుడు ధీరజ్ రిసెప్షన్ కార్యక్రమంలో మంగళవారం రాత్రి నెల్లూరు లోని కెపిఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తో కలిసి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కాలుష్యంపై చర్యలు ఎక్కడ.?



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పరిశ్రమల కాలుష్యంపై అధికారులు చర్యలు ఎక్కడ తీసుకుంటున్నారని మండల జనసేన పార్టీ అధ్యక్షులు మనుబోలు గణపతి ప్రశ్నించారు. బుధవారం సాయంత్రం ఆయన మాట్లాడారు. కాలుష్యం మూలంగా ఎన్నో గ్రామాలు అతలాకుతంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేస్తామని హెచ్చరించారు.

## సుస్థిరత అభివృద్ధిపై శిక్షణ పూర్తియింది

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సుస్థిరత అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాలను రెండు రోజులు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించింది. బుధవారం నాటికి ఈ శిక్షణ పూర్తయింది. వందమందికి పైగా శిక్షణ పొందారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న అధికారులు సమగ్ర అభివృద్ధి పై పని చేయాలని శిక్షణ ఇచ్చిన అధికారులు తెలియజేశారు. ఈ రెండు రోజులు మండల స్థాయి ఉన్నతాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, గ్రామ సచివాలయాల సిబ్బంది శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు వీధి వ్యాపారం నుండి దరఖాస్తులు ఆహ్వానం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కాలవ నందు, సత్యనారాయణపురం నుండి మైపాడు గేట్ కోడలి వరకు గల 200 షాపులు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నందుకు వీధి వ్యాపారుల జీవనోపాధి కొరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అట్టి ప్రదేశం నందు వివిధ రకాల వీధి విక్రయదారులు, వ్యాపారస్తులు నుండి తేదీ 12-12-2024 నుండి 18-12-2024 లోపల వ్యాపారం చేసుకోను నిమిత్తం ఆసక్తిగల వ్యాపారస్తులు దరఖాస్తు చేసుకో వా లని నెల్లూరు మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అట్టి దరఖాస్తుదారులు 18 సంవత్సరాలు పైబడిన వారు అదేవిధంగా దరఖాస్తుదారులు కచ్చితంగా వీధి వ్యాపారాలుగా నెల్లూరు నగరపాలక సంస్థలో నమోదు కాపాడిని వారు తమ ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్కు, మూడు ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

## కందుకూరులో స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయండి : ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కందుకూరులో సుమారు 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఖాదీ కార్యాలయం శిధిలావస్థకు చేరిందని, దాని స్థానంలో ఖాదీ, గ్రామ పరిశ్రమల కోసం స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యస్థ పరిశ్రమల శాఖమంత్రి జితన్ రామ్ మాంఝీని విన్నవించారు.

# రైతులను విస్మరిస్తుంది

- రేపు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా
- మాజీ మంత్రి కాకాణి వెల్లడి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రైతు సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో ఈనెల 13వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే ధర్నా కార్యక్రమానికి సంబంధించి వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వడం లేదని వైసీపీ ప్రభుత్వంలో బీమా ప్రీమియం మొత్తాన్ని రైతుల తరఫున ప్రభుత్వమే చెల్లించిందని తెలిపారు. ప్రస్తుతం రైతుల వాటా చెల్లిస్తేనే ప్రభుత్వం ప్రీమియం చెల్లిస్తామని చెబుతోందన్నారు. దీనివల్ల రైతులకు నష్టం జరుగుతుందని చెప్పారు. ధాన్యం సేకరణలో కూడా ప్రభుత్వం సరిగా వ్యవహరించడం లేదని తెలిపారు.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ఎంపిడిఓ కార్యాలయంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జీవన ప్రమాణాలు ఆర్థిక స్థితిగతులపై ఏపీఎస్ ఐఆర్డి పిఆర్ రాష్ట్ర పరిశీలకులు ఏ.రమేష్ గ్రామీణ ప్రాంతాలలో నివసి స్తున్న ప్రజల యొక్క జీవన ప్రమాణాలతో పాటు వారి యొక్క ఆర్థిక స్థితిపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజా ప్రతి నిధులు అధికారులు గ్రామాలలో ప్రజలతో భాగస్వామ్యంతో సమన్వయం తో పనిచేసి గ్రామ పంచాయతీల అభివృద్ధికి దోహత పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.సుబ్రహ్మణ్యం, ఎంపీపీ మేకల సుజాత, విస్తరణాధికారి (పిఆర్ అండ్ ఆర్డి) ఎస్.కె నయీమ్ తాజ్ హసన్, ఈటిసి బాపట్ల నుండి లింక్ ఆఫీసర్ బి.వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మదేవి సాగునీటి సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం బ్రహ్మ దేవి సాగునీటి సంఘం ఎన్నికలకు అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారు. ఎన్నికల అధికారులు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ నందు నోటిఫికేషన్ వివరాలను కాగితం రూపంలో గోడలకు అతికించినారు. ఈ విషయాన్ని ఎన్నికల అధికారులు మధుసూదన్ తెలియజేసినారు. ఎన్నికల నిర్వహణ తదితర అంశాలు నోటిఫికేషన్‌లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా భారతీయ భాషా వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో భారతీయ భాషా వేడుకలను బుధవారం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజనీ హాజరై మాట్లాడారు. మాతృభాషను సంరక్షించి భావితరాలకు అందించి భారతదేశం వివిధ భాషలను పరిరక్షించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆంగ్ల విద్య ఉద్యోగం కోసం మాత్రమే అని, మాతృభాష మన జీవితం, సంస్కృతి అని తెలిపారు. చిన్నస్వామి సుబ్రహ్మణ్య భారతి జన్మదిన సందర్భంగా భారతీయ భాషా వేడుకను జరుపుకుంటున్నామని తెలియజేశారు. ప్రపంచంలో భారతదేశం విభిన్న సంస్కృతి, సాంప్రదాయ, సమైక్య సమ్మేళనం అని తెలిపారు. ఇందులో భాగంగా బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థినిలు సాంప్రదాయపు దుస్తులు ధరించి తెలుగు సంస్కృతిని చాటారు. తెలుగు భాష, భారతదేశ వివిధ భాషలకు సంబంధించిన వస్త్రధారణతో సంగీత, నృత్య ప్రదర్శనలు గావించారు. ఈ కార్యక్రమంలో డీన్, స్టూడెంట్ అఫైర్స్, ప్రొఫెసర్ జె.కాత్యాయని, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# వైసీపీ నుండి తెలుగుదేశంలో చేరికలు



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపాలిటీ పరిధిలో నున్నటి వంటి ఏకాంబర కుప్పం వైసీపీ కు చెందిన దయాలన్ అతని అనుచరులు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. వారిని కండువా కప్పి ఆహ్వానించారు.

# ఎంపిడిఓకార్యాలయం ముఖద్వారం వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలి : ఎంపీపీ

**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** నాయుడుపేట లోని ఎంపీడీవో కార్యాలయ ముఖద్వారం వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. బుధవారం ఆమె ఎంపిడిఓ కె. సురేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ మనోజ్, సిబ్బందితో కలసి కార్యాలయం ఒక ద్వారం వద్ద అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎంపీడీవో కార్యాలయం ముఖ ద్వారం వద్ద భారీ గుంతలు ఏర్పడి,వర్షపు నీటితో బురదమయంగా ఉండడంతో కార్యాలయానికి రాకపోకలు సాగించేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ఒక ద్వారం వద్ద రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు.



# రాధాకృష్ణుల, గోమాతలకు ప్రత్యేక పూజలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాయలచెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠ మహాక్షేత్రంలో కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య ఆశీస్సులతో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతృశ్రీ రమ్యానందభారతీ స్వామి వారి ఆశీస్సులతో గీతా జయంతి సందర్భంగా శ్రీ రాధా కృష్ణు లకు, గో మాతలకు ప్రత్యేక పూజ నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమతుల ఎరువుల ద్వారా పంటలలో అధిక దిగుబడి సాధించవచ్చును

**పాకాల, మేజర్‌న్యూస్:** రైతులు తన పొలంలో సమతుల ఎరువులు పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చునని, డి ఆర్ సి వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు. పాకాల మండలంలో కే వడ్డేపల్లి రైతు సేవకేంద్రం నందు, జల వనరుల కేంద్రం తిరుపతి వారు పంచాయతీ సర్పంచ్ వరలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకి సమతుల ఎరువులను రైతులు పాటించడం ద్వారా పంటలలో అధిక దిగుబడులను , భూసార సంరక్షణను, అవశ్యకతను గూర్చి రైతులకు వివరించారు. అలాగే వరి, మామిడి పంటలలో పాటించవలసిన సాంకేతికత పద్ధతులను గూర్చి తెలియజేయడం జరిగింది. ఈ రైతు శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వేణుగోపాల్, విస్తరణాధికరి రమేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు కౌశిక్ రైతులు పాల్గొన్నారు.



# జాబ్ మేళాలో 19 మందికి ఉద్యోగాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, డి.ఆర్.డి.ఎ సంయుక్తంగా బుధవారం స్థానిక పుంగనూరు ప్రభుత్వ ఐ. టి. ఐ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో 1 9 ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో యన్. శ్రీనివాసులు రెడ్డి ప్రిన్సిపాల్, ఎంప్లాయ్మెంట్ ఆఫీసు తరుపున కుమార్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వి. సుబ్రహ్మణ్యం, వి. సిసింద్రి తదితర అధికారులు పాల్గొనారు.




# ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకి కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపేట వేస్తుందని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. అకరంపల్లి గవర్నమెంట్ హై స్కూలులో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్మ, అర్బన్ తహసిల్దార్ భాగ్యలక్ష్మి పాల్గొని ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ డిసెంబర్ 6 నుంచి 8 వరకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. నిరంతరం ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రజల రక్షణకై కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారం కానీ వాటిని రెవిన్యూ సదస్సుల ద్వారా గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు బృందంతో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో వచ్చిన తమ భూములకు సంబంధించిన సమస్యలను భూ యజమానులు అధికారులు దృష్టికి తీసుకురావచ్చని తెలియజేశారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గ్రామ మండల స్థాయి ప్రజా ఫిర్యాదులను పర్యవేక్షించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. అధికారులు నిర్దేశించిన సమయంలో దరఖాస్తుల స్వీకరించి వాటిని పరిష్కరిస్తారు. అన్ని పిటిషన్లు ఆర్టిజిఎస్ గ్రీవెన్స్ పోర్టల్ లో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన విండో నందు ఆన్లైన్లో నమోదు చేస్తారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, నగర టిడిపి ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్, మన్యం శ్రీనివాసులు, కుమారేమ్మ, చేజర్ల మనోహర్ ఆచారి, సుబ్బు యాదవ్, ఆ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రజలు పాల్గొన్నారు.

# భగవద్గీత పఠనం వ్యక్తిత్వ వికాసానికి ఊతం : లీలా పారాయణ దాస్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భగవద్గీత సకల శాస్త్రాల సమాహారమని, వైరాగ్యం ఆవరించినపుడు కార్యోన్ముఖుణ్ణి చేసి ఉపశమనం అందించే గొప్ప అద్భుత గ్రంథమని భగవద్గీత పఠనం వ్యక్తిగత వికాసానికి ప్రేరణగా నిలుస్తుందని ఇస్కాన్ ఆలయ సంచాలకులు ప్రజా సంబంధాల అధికారి లీలా పారాయణ దాస్ అన్నారు. శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం భగవద్గీత ఆవిర్భావ దినోత్సవం 'గీతా జయంతి'ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లీలా పారాయణ దాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. యువతలో కర్తవ్య నిర్వహణకు పురిగొల్పి వ్యక్తిత్వ వికాసానికి ప్రేరణగా నిలిచేదని,




ప్రస్తుత తరుణంలో రకరకాల ఉద్రేకాలకు లోనౌతున్న యువత వాటికి భగవద్గీత ప్రేరేపిస్తుందన్నారు. ప్రస్తుత తరుణంలో రకరకాల ఉద్రేకాలకు లోనౌతున్న యువత వాటికి దూరమవ్వటానికి చిత్తశుద్ధితో ఆచరించవలసిన నియమావళి భగవద్గీత.అన్నారు. గౌరవ అతిథి విశ్రాంతి ఉపాధ్యాయులు కందమూరి శేషయ్య మాట్లాడుతూ మానసిక రుగ్మతలు, అంతర్గత ఆందోళనలతో సతమతమౌతున్న నేటి మానవాళికి భగవద్గీత సారాంశం విజ్ఞానం సాంత్వన చేకూర్చి మనసును నిర్మలంగా చేయగలదని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, సి.ప్రకాష్ బాబు మాట్లాడుతూ భగవద్గీత శ్రీకృష్ణ భగవానుడు మానవాళికి అందించిన ఎంతో అమూల్యమైన సంపదని, కేవలం గ్రంథ పఠనంతో సరిపెట్టుకోకా నిత్య జీవితంలో ఆచరించాలన్నారు. భగవద్గీత పద్దెనిమిది అధ్యాయాల వికాస గ్రంథంలోని పన్నెండవ అదాయం భక్తియోగంలోని శ్లోకాలను, అధ్యాపకులు డా. కె.వేంకట రమణమ్మ, డా.వి.ప్రసన్న లక్ష్మీ, కె.యమున ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో పారాయణం చేసి ఆకట్టుకున్నారు. అనంతరం ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో బృందావన్ దాస్, ఇస్కోన్, అధ్యాపకులు, వై.గంగాధర్ రావు, పి. ప్రియవర్ధన బాబు, డా సి.శ్రీనివాసుల నాయుడు, కె. సోమశేఖర్, డా.సి.ఎల్.చెన్నా రెడ్డి, ఈ.లోకేష్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడమే తన లక్ష్యం-ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రజల దాహార్తి తీర్చుడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ వివిఎం థామస్ అన్నారు. గంగాధర నెల్లూరు మండలం వీరక నెల్లూరు పంచాయితీలో తాగునీటి బోర్లు చెరువులో మునిగిపోవడంతో ఆ పంచాయతీలో తాగునీటి ఎద్దడి ఏర్పడింది. దీనిని గమనించిన ఎమ్మె ల్యేయుద్ధ ప్రాతిపదికన నూతన బోరును డ్రిల్లింగ్ చేపించారు. బుధవారం బోరులో నీరు సమృద్ధిగా పడడంతో ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



# భూమి సమస్యలపై రెవెన్యూ సదస్సు



**వాకాడు, మేజర్ న్యూస్:** రైతు భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రవేశపెట్టిందని, రైతులందరూ వెంటనే భూ సమస్యలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి సీనియర్ నాయకుడు ఉచ్చూరు లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముట్టెంబాక, జువ్వి నట్టు పంచాయతీ గ్రామాల్లో తహశీల్దార్ రామయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సు కార్యక్రమం పెట్టారని, ఈ కార్యక్రమం ద్వారా అనేక భూ సమస్యలు పరిష్కరిస్తారని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, భూ సమస్యల మీద 15, సర్వే కొలతలకు ఒక దరఖాస్తు వచ్చాయన్నారు, జువ్వి నట్టు నుండి భూ సమస్యల మీద పది అర్జీలు వచ్చాయన్నారు, వెంటనే భూ సమస్యల పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ రావు, సర్పంచులు నల్లారెడ్డి అనిల్ కుమార్ రెడ్డి, సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకుడు, మాజీ సర్పంచ్ ద్వారకనాథ్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సందీప్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అఖిల్ యాదవ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# భూ సమస్యలకు రెవెన్యూ సదస్సు మంచి అవకాశం : మాజీ ఎంపీ నెలవల

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు రైతు లకు మంచి అవకాశమని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు.మండలంలోని చిల్లకూరు సచివాలయం నందు ప్రభుత్వ ఆదేశాలు మేరకు తహసీల్దార్ ఎస్.ద్వారకానాద్ రెడ్డి అధ్యక్షతన రెవెన్యూ సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు ప్రవేశపెట్టిన రీ సర్వే కార్యక్రమం ద్వారా ఎవరు భూములు ఎవరు సర్వే చేసారో తెలియని పరిస్థితి ఉనిందన్నారు.ఎన్నికల ముందు చెప్పిన విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు. మండలంలో ఉన్న రైతులు అందరూ రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంతోషి బాయి, మండల సర్వేయర్ పూజిత, గ్రామ రెవెన్యూ అధికారి వంశీ కృష్ణా, స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్, సీనియర్ టీడీపీ స్థానిక నాయకులు పాపాడి రాజారెడ్డి,నాయకులు దువ్వూరు రాకేష్ రెడ్డి, సిద్దలయ్య నాయుడు, వేణు రెడ్డి, పాలచురు సుబ్బరామయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిట్రగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ సెర్చ్






**బోగోలు, మేజర్‌న్యూస్ :** బిట్రగుంట పరిధిలోని కప్పరాళ్ల తిప్ప అల్లిమడుగు సంగంలో బుధవారం తెల్లవారుజామున కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కావలి డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో 5మంది సీఐలు, 12మంది ఎస్ఐలు, ఇతర సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిపి సుమారు 120 మంది పోలీస్ సిబ్బందితో ఈ రీసెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సుమారు 480 ఇళ్ళను క్షుణ్ణంగా తనకి చేపట్టారు. సరైన పత్రాలు లేని 47 ద్విచక్ర వాహనాలు, 1 ఆటో, 1 అశోక్ లైలాండ్ దోస్త్ స్వాధీన పరుచుకున్నారు. ముగ్గురు అనుమానితులను గుర్తించి విచారణ చేపట్టారు. రౌడీ షీటర్స్ సస్పెక్ట్ షీటర్స్ ఇళ్ళు తనిఖీ చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు దొంగతనాల నివారణకు

- 47 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, ఒక అశోక్ లేలాండ్ దోస్త్ స్వాధీనం
- ముగ్గురు అనుమానిక వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

శాంతి భద్రతలను పరిరక్షణ అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికలు జిల్లాలో అసాంఘీక కార్యకలాపాల నిర్మూలనకు కఠిన ఆదేశాలు, అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు నమోదు చేయండి జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కావలి డీఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ.. ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, వెండి, బంగారు వంటి చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు వాహనాలు అక్రమ మద్యం ఆయుధాలు, పేలుడు పదార్ధాలు, మాదక ద్రవ్యాలు వంటి వాటిని గుర్తించి స్వాధీన పరుచుకోవడం. కప్పరాళ్ళ తిప్ప పరిధిలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా శోధించిన పోలీసులు. ఈ కార్యక్రమంలో కావలి డీఎస్పీ శ్రీధర్, కావలి రూరల్ సీఐ పాపారావు, కావలి రూరల్ పిఎస్ సీఐ రాజేశ్వరరావు, కావలి వన్టౌన్ సీ ఫిరోజ్, కావలి టూ టౌన్ సీఐ గిరిబాబు, కలిగిరి సీఐ వెంకటనారాయణ, కావలి వన్ టౌన్ ఎస్ఐ సుమన్, బిట్రగుంట ఎస్ఐ బోజ్యనాయక్, అల్లూరు ఎస్ఐ కిషోర్ బాబు, దగదర్తి ఎస్ఐ జంపాని ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

### అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి

# కేంద్రం ఏం చర్యలు తీసుకుంది : ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** భారత అంతరిక్ష రంగంలో గత ఐదేళ్లలో ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. బుధవారం ఈ మేరకు లోక్‌సభలో ఆయన పలు అంశాలపై వివరాలు ఆరా తీశారు. ఇస్రోతో భాగస్వామ్యం కలిగి ఉన్న ప్రైవేటు కంపెనీల జాబితాను తెలియజేయాలని కోరారు. అలాగే గత ఐదేళ్లలో దేశంలో అంతరిక్ష పరిశోధనలు, సాంకేతికతకు సంబంధించి ఇస్రోతో అనుసంధానం అయి పనిచేస్తున్న ప్రైవేట్ కంపెనీలు నమోదు చేసిన మొత్తం ఆవిష్కరణలపై వివరాలు అడిగారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు ప్రధానమంత్రి కార్యాలయ సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు సహాయ శాఖ మంత్రి డా. జితేంద్రసింగ్ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ఇండియన్ స్పేస్ ప్రోగ్రాం ప్రారంభం నుంచి పరిశ్రమ భాగస్వామ్యం వెన్నుదన్నుగా ఉందని పేర్కొన్నారు. ప్రయోగ వాహనం, ఉపగ్రహాలు రెండింటికీ సంబంధించిన పదార్థాలు, ఉప- వ్యవస్థలను ఉత్పత్తి చేయడానికి మన ఇస్రో స్వయం సమృద్ధి సాధించిందని వివరించారు. అయితే, ఇస్రో మరియు ప్రైవేట్ కంపెనీల మధ్య అంతరిక్షానికి సంబంధించి ఎలాంటి ప్రైవేటు భాగస్వామ్య ప్రాజెక్టులు లేవన్నారు. అలాగే ఇస్రో ప్రస్తుతం ప్రైవేట్ కంపెనీలతో ఎలాంటి పేటెంట్లు కలిగి లేదని సమాధానమిచ్చారు.

# పెండింగ్ జీతం, బకాయిలు చెల్లించాలని నిరసన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో తమకు 2 నెలల జీతాలు, పెండింగ్ బకాయిలు ఉన్నాయని స్థానిక సిఐటియు నేతలతో కలిసి స్థానిక మున్సిపల్ కార్మికులు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిలబడి నినాదాలు చేస్తూ తమ నిరసన తెలియజేశారు. తమ జీతంతో పాటు గతంలో తమకు రావలసిన బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని అలాగే కార్మికులకు అందించవలసిన సబ్బులు, నూనెలు, యూనిఫామ్‌లను అందించాలని వారు డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. కార్మికులతోపాటు మద్దతుగా ఆత్మకూరు పట్టణ సిఐటియు అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, సిపిఎం పార్టీ కార్యదర్శి డేవిడ్ రాజులు ఈ నిరసనలో పాల్గొన్నారు. నినాదాలు చేసిన అనంతరం మున్సిపల్ కార్యాలయం సిబ్బందికి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. పని చేస్తేనే పూట గడవని పరిస్థితుల్లో ఉంటే నెలలు తరబడి జీతాలు నిలుపుదల చేస్తే వారి పరిస్థితి ఏమిటని వెంటనే వారికి రావలసిన జీతాలతో పాటు గతంలో రావాల్సిన బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని మునిసిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గడ్డం నాగేంద్ర, గురవయ్య, చారుహాసన్, భాస్కర్, దేవరపాటి చిన్నబాబు, నిజాం, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్ల మరమ్మతు పనులను

## వేగవంతం చేయండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర వ్యాప్తంగా ప్రధాన రోడ్లపై జరుగుతున్న మరమ్మతు పనులను వేగవంతం చేయాలని కమిషనర్ సూర్యతేజ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక గాంధీ నగర్ రోడ్డు, కరెంట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన రోడ్లపై జరుగుతున్న ప్యాచ్ వర్క్ పనులను కమిషనర్ మంగళవారం రాత్రి పర్యవేక్షించారు. అనంతరం గాంధీ నగర్ మున్సిపల్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. పర్యటనలో భాగంగా మాగుంట లేఅవుట్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ వీధిలైట్లను కమిషనర్ పరిశీలించారు. అనంతరం సంతపేటలోని పాత మార్కెట్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## డైకస్ రోడ్డులో ఆలయం తొలగింపు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వెంగళరావు నగర్ సెంటర్ డైకాస్ రోడ్డు మధ్యలో ఉన్న నాగుల పుట్ట ఆలయమును రోడ్డు విస్తరణలో భాగంగా బుధవారం తొలగించారు. ఏటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా క్రూలదోసారు. దీంతో స్థానికులు ఆపాలని ప్రయత్నం చేసిన కాంట్రాక్టర్ ఒప్పుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తపరిచారు. దేవతా విగ్రహంను నిర్ధాక్షిణ్యంగా తొలగించారు. కనీసం గడువు ఇవ్వకుండానే తొలగించడాన్ని తప్పుపట్టారు. ఇది నెల్లూరు రూరల్ పరిధిలో ఉన్న కనీసం నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ నుండి ఎవరూ ఆపకపోవడం ఎన్నో అనుమానాలకు తావిస్తుంది. దీనిపై హిందూ సంఘాల ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. దేవతా విగ్రహంను ఆలయంను అతి దారుణంగా పగుల గొట్టిన కనీసం ఏ ప్రజాప్రతినిధి స్పందించిన దాఖలా లేదు. హిందు దేవతలు దేవుళ్ళను అవమానించడం పరిపాటిగా మారింది.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుంద తహసీల్దారు సుభద్ర పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సున్నాంవారి చింతల గ్రామాల రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆయా సదస్సుల్లో వివిధ సమస్యలపై రైతులు అర్జీలు సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు అందజేసిన ఆర్జీలకు త్వరలో పరిష్కారమార్గం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ డీటీ హసీనా, ఆర్ఐ సురేంద్ర, వీఆర్వోలు రాజేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.